


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 9 జనవరి 2025 5 పేజీలు




# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఎస్.హెచ్.జీల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు ప్రగతిపై సమీక్ష






**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి వేయి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య పరస్పర ఒప్పందం ఖరారయ్యిందని తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్ తదితరులతో కలిసి డిప్యూటీ (మిగతా 2లో)

### ఎగుమతి కార్యాచరణ ప్రణాళికలపై వ్యవస్థాపక అవగాహన కార్యక్రమాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

### - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

ఎగుమతి కార్యాచరణ ప్రణాళికలపై వ్యవస్థాపక అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవస్థాపక ప్రణాళికలపై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ఎగుమతులు చేసే వాటిపై అనుమానాలు, సలహాలు, సూచనలు అందించడానికి వివిధ విభాగాల వాటాదారులతో ఈ అవగాహన కార్యక్రమంలో చర్చించారని, సమస్యలను దశలవారీగా నివృత్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమం జిల్లాలోని వ్యాపార వేత్తలకు ఉపయోగకరంగా ఉంటుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో అత్యధికంగా సాగవుతున్న వరి ధాన్యం నాణ్యత ప్రమాణాలు కలిగి వున్న వాటిని ఎగుమతులు చేసుకోవచ్చని సూచించారు. జిల్లా నుండి ఎగుమతులను నిరోధించే పలు అడ్డంకులను (మిగతా 2లో)




# నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సుభాష్ నగర్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనా రాయణ జిల్లా విద్యశాఖ ఉన్నత అధికారు లతో సమీక్షా నిర్వహించడం జరిగింది. నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వణమైన స్థితిలో ఉన్నాయని కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరి ంచడం లేదని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని అసహనం వ్యక్తం చేసారు. ఉపాధ్యా యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, నాణ్యమైన విద్య అందకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మేను ప్రకారం మిడ్డే మిల్స్ అందించాలని అలాగే నాణ్యమైన విద్య అందించాలని అన్నారు, నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉపాధ్యాయుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని విద్యశాఖకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వచ్చే విద్య సంవత్సరానికి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా తల్లితండ్రుల్లో అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూల్స్ గా తీర్చిదిద్దేల కృషి (మిగతా 2లో)



### ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం

# దరఖాస్తులు చేసుకోవాలి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు (మిగతా 2లో)




# ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ దగ్గర్లో లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు (మిగతా 2లో)



# ప్రైవేటు మెడికల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలి

## PYL, POW సంఘాల డిమాండ్

**సూర్య నిజామాబాద్ రూరల్**

నిజామాబాద్ జిల్లాలో ప్రైవేటు మెడికల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని పీవైఎల్, పీఓడబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్, రూరల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. గోదావరి, కే.సంధ్యారాణి, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. సాయిబాబా లు మాట్లాడుతూలి... ప్రగతిశీల మహిళా, యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా నిజామబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో, మెడికల్ షాపుల్లో సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. మెడికల్ ఏజెన్సీలు, షాపుల్లో ధనార్జనే ధ్యేయంగా వ్యాపారం నిర్వహిస్తున్నారన్నారు. క్వాలిటీ మందుల పేరుతో, ప్రజలకు అధిక ధరలకు విక్రయిస్తూ విచ్చలవిడిగా దోచుకుంటున్నారన్నారు. కొన్ని మెడికల్ ఏజెన్సీలు,



షాపులు కాలపరిమితి పూర్తయిన మందులను కూడా అమ్ముతున్నారన్నారు. ఫార్మసిస్ట్ లేకుండానే, మెడికల్ ఫార్మసీ సర్టిఫికెట్ ఇతరులది తీసుకొని, ఆ పేరు మీద వేరొకరు మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారన్నారు. జనరిక్ షాపులల్లోనూ నిర్ణయించిన ధరల కన్నా, అధిక రేట్లు వసూలు చేస్తున్నారన్నారు. డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండానే మెడికల్ షాపుల్లో విచ్చలవిడిగా మందుల అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో నడుస్తున్న మెడికల్ షాపుల్లో అధిక ధరల దోపిడీ తీవ్రస్థాయిలో ఉంటున్నదన్నారు. టాబ్లెట్లు మందులకు ప్రత్యేకమైన కంపెనీల పేర్లు పెట్టి, మందులు పూర్తిస్థాయిలో తీసుకోవాలని కండిషన్లు పెట్టి, అధిక ధరలకు విక్రయిస్తునారన్నారు. కొన్ని మెడికల్ షాపుల్లో మందులను నిలువ చేసే సదుపాయాలే లేవని, ఫార్మసిస్టులు లేరన్నారు. ప్రజలకు అమ్ముతున్న మందులకు సరైన బిల్లులు ఇవ్వడం లేదన్నారు. తద్వారా ప్రజలకు ప్రభుత్వానికి తీవ్రమైన నష్టం జరుగుతున్నదన్నారు. వీటన్నిటిమీద సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉన్నదని, అందువల్ల మెడికల్ షాపులపై, ఏజెన్సీలపై ఔషధ నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన దాడులు జరిపి మెడికల్ మాఫియా నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సత్యక్క, జిల్లా నాయకులు పిట్ల రమ, పద్మ, నాగమణి, సునంద, నర్సవ్వ, అమూల్య, నాగమణి, పావని, శాంత, సరిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని వినతి..

**సూర్య నిజామాబాద్ రూరల్**



నందిపేట్ మండల్ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని గ్రామ అభివృద్ధి కమిటీ,రైతులు అందరూ ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ రథసారథి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి ఆర్మూర్ లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది నందిపేట్ రైతుల చిరకాల వాంఛ అయిన ప్రాథమిక వ్యవసాయ సంఘం నందిపేట్ లో ఏర్పాటు అయితే అందరికీ అందుబాటులో ఉంటుంది కావున నందిపేట్ రైతుల కోరిక మేరకు సహకార సంఘం నందిపేట్లో ఏర్పాటుకు కృషి చేస్తానని వినయాన్న హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎర్రం మురళి,మాచర్ల చిన్న సాయిలు,సాంబారు నారాయణ రైతులు ఎర్రం నడిపి ముత్యం,కొండాపురం నర్సయ్య,నాగుల ఆశన్న,మంద చిన్నయ్య,మాచర్ల పెద్ద సాయిలు,దమ్మాయి శ్రీను,దమ్మాయి సుధాకర్,నాగ చిన్నయ్య,గడ్డం చిన్నారెడ్డి,నాగ ఆర్మూర్ గంగారాం,ఏషాల పెద్ద చిన్నయ్య, పిరాజి నాగరాజు,బర్ల అదేందర్,పండ్ల అశోక్,కుమ్మరి సాగర్,బుక లింబన్న ,మచ్చర్ల లింగన్న,దారం శంకర్,కాల రమేష్,గొల్ల మల్లయ్య పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**సూర్య,భీమ్‌గల్**



జాతీయ రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా భీమ్‌గల్ మండల కేంద్రంలోని ఎల్.జే ఫంక్షన్ హాల్లో ఎస్సై జి.మహేష్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ సభ్యులకు,డ్రైవర్లకు రోడ్డు భద్రత మీద అవగాహనతో పాటు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపకూడదుని,హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని ,వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు కలిగి ఉండాలని, ఓవర్ లోడ్ తో జనాలను వాహనంలో ఎక్కించుకోవద్దని,ఓవర్ టేక్ చేసే క్రమంలో సరైన జాగ్రత్త వహించాలని తెలిపారు.అలాగే సైబర్ నేరల గురించి మాట్లాడుతూ ఎవరైనా పోలీసులమని ఫోన్ చేస్తే నమ్మొద్దనీ సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, గుర్తు తెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు చెప్పవద్దని,డిజిటల్ అరెస్ట్ అనేది లేదని తెలిపి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

## మాక్లూర్ సొసైటిని విభజించాలని వినతి

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ వ్యవసాయ సహకార సంఘాన్ని విభజించాలని సొసైటీ చైర్మెన్,డైరెక్టర్లు ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి కీ బుధవారం వినతి పత్రం అందజేశారు.మాక్లూర్,కల్లెడ, చిక్లీ,గొట్టుముక్కల గ్రామాలలో వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటుకు కృషి చేస్తానని వినయ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అశోక్,వైస్ చైర్మన్ శేఖర్,డైరెక్టర్లు దయాకర్ రావు,రమేష్,కాశీనాథ్ రావు,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయదారులకు కరెంట్ కనెక్షన్లు తక్షణమే మంజూరు

### - ఎస్ ఈ శ్రావణకుమార్

**సూర్య కామారెడ్డి**



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకైన రైతులకు ప్రత్యేక కార్యాచరణ అవలంభిస్ యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని కామారెడ్డి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ %చీ%. శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ ఏడాది ( 1-1-2024 నుండి 31-12-2024) వరకు 4484 సర్వీసులను మంజూరు చేశామని తెలిపారు. ఒక డిసెంబర్ నెలలోనే దాదాపు 679 సర్వీసుల మంజూరు చేశామని తెలిపారు. 2023 సంవత్సరం తో పోల్చుకుంటే దాదాపు 45% శాతం పెరిగిందని అన్నారు. వ్యవసాయ సర్వీసుల మంజూరుకు తీసుకోవాల్సిన అన్ని సత్వర చర్యలు తీసుకుంటూ త్వరితగతిన రిలీజ్ చేస్తున్నామని వివరించారు . రైతుల పట్ల నిబ్బద్ధత వారి శ్రేయస్సు కోరుకుంటూ వారికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అధిక ప్రాధాన్యత ఇస్తూ మంజూరు విష యంలో పెద్ద పీట వేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు . వ్యవసాయ సర్వీసుల మంజూరు ప్రక్రియ మొత్తం ఆన్ లైన్ చేయడం ద్వారా ఎప్పటి కప్పుడు దరఖాస్తు ఎక్కడ పెండింగ్ ఉన్నది , ఎవరి దగ్గర పెండింగ్ ఉన్నది దానికి గల కారణాలను సవివరంగా అగ్రికల్చర్ పోర్టల్ ( ఆన్ లైన్ ) లో చూసుకునే వెసులు బాటు ఉందన్నారు . దీని ద్వారా మంజూరు లో ఆలస్యం లేకుండా వేగంగా మంజూరు అవుతున్నాయని అన్నారు . అలాగే E-Stores విధానం ప్రవేశపెట్టడం ద్వారా కావాల్సిన మెటీరియల్ ను ఆన్ లైన్ ద్వారా రిజర్వ్ చేసుకొని మెటీరియల్ ను కావాల్సిన సమయంలో తీసుకొని పనులు ప్రారంభించడం వలన వెంటనే మంజూరుకు ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు . పేపర్ పని లేకుండా ఆన్ లైన్ ద్వారా మెటీరియల్ తీసుకునే సౌలభ్యం విద్యుత్ శాఖ కు , రైతులకు ఎంతో మేలు చేకురుతుందని చెప్పారు. విద్యుత్ అధికారులు రైతులకు మరింత చేరువై వారి సమస్యలను పరిష్కరించే దిశగా "పొలంబాట" కార్యక్రమాన్నిచేపట్టామని చెప్పారు . రైతు లకు వ్యవసాయ సర్వీసుల మంజూరుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని వెన ంవెంటనే మంజూరు చేసేందుకు ఆహర్నిశలు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు .

## జాగృతి దివస్ సందర్భంగా సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి**




బుధవారం నాడు సైబర్ జాగృత దివాస్ సంధర్భంగా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం విజన్ జూనియర్ కాలేజీ , కామారెడ్డి నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 1.డిజిటల్ అరెస్ట్ 2. APK ఫైళ్లు 3. బ్యాంకుల నుంచి నకిలీ కాల్స్ 4.ఇన్వెస్ట్మెంట్స్ (స్టాక్) మోసాలు 5. డైల్ 1930 ప్రాముఖ్యత 6. గోల్డెన్ అవర్ ప్రాముక్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సైబర్ కానిస్టేబుల్ ప్రవీణ్, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ రోజ మరియు కళాశాల విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యతమైనటువంటి భోజనాన్ని అందించాలి

**సూర్య రెంజల్**



ప్రభుత్వం అందిస్తున్నటువంటి మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ అన్నారు. రెంజల్ మండలంలోని సాటపూర్ లోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల మరియు తెలుగు -ఉర్దూ ప్రైమరీ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్నటువంటి మధ్యాహ్న భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్నటువంటి మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న సమయంలో అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అందిస్తున్న సరుకుల వివరాల రికార్డులను తనిఖీ చేశారు.ఆయన వెంట సూపర్డెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, ఉపాధ్యాయులు విద్యార్థిని ఉన్నారు.



## విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య మోర్తాడ్**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మోర్తాడ్ ఎస్ఐ విక్రమ్, సిబ్బంది కలిసి విద్యార్థులకు సైబర్ క్రైమ్ తో పాటు పలు నేరాలు ఏవిధంగా జరుగుతాయనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులనుద్దేశించి ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎందరో అమాయకులు బలి అయ్యారన్నారు. ఫోన్ ద్వారా బాధితులను ట్రాప్ చేసి ఓటిపి పాస్వర్డ్ తెలుసుకొని వారి అకౌంట్లో ఉన్న డబ్బులు కాజేసిన పలు సంఘటనలు వెలుగు చూశాయన్నారు. అంతేకాకుండా బ్యాంకు లావాదేవిల్లో కొన్ని సమస్యలు ఉన్నాయని బ్యాంకు సిబ్బంది లాగా మాట్లాడి బ్యాంకు అకౌంట్ నంబర్ ఓటిపి చెప్పాలని నమ్మించి మోసం చేసిన సంఘటనలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేశారు. మరో విధమైన మోసాలకు పాల్పడుతున్న విషయాలను తెలుపుతూ వివిధ శాఖల పేర్లు చెబుతూ మీపై కేసు నమోదు అయ్యింది ఇంత డబ్బులు ఫోన్పే ద్వారా చెల్లిస్తే కేసు మాఫీ చేస్తామని సరికొత్త మోసాలకు పాల్పడుతున్న విషయాలను విద్యార్థుల దృష్టికి తీసుకువచ్చారు. ఏదైనా ఇబ్బందికరంగా ఉన్నట్లుగా గాని ఫోన్ చేసిన వ్యక్తులపై అనుమానంగా ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తెలిపారు.అంతేగాకుండా ఇటు తల్లిదండ్రులకు అటు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరారు. మీ భవిష్యత్తు మీ చేతులోనే ఉందని, అది ఎప్పటికీ మర్చిపోవద్దని ఎస్ఐ విక్రమ్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో లిఫ్ట్ ఏర్పాటుకు పరిశీలించిన అధికారులు

**సూర్య రెంజల్**



ఎమ్మెల్యే ఆదేశాలను మేరకు లిఫ్టు ఏర్పాటుకు స్థల పరిశీలన చేసినట్లు ఇరిగేషన్ డి ఈ బలరాం తెలిపారు. బుధవారం రెంజల్మండలంలోని బాగేపల్లి గ్రామస్తులకు సాగునీరు అందించేందుకై బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డిని రైతులు, గ్రామస్తులు కలిసి తెలిపిన ఆదేశాల మేరకు బాగేపల్లి శివారులో స్థల పరిశీల చేసినట్లు అధికారులు తెలిపారు. లిఫ్టు గ్రామస్తులకు పక్కనే ఉన్న కొన్ని సంవత్సరాల నుండి పంటలు పండించుకునేందుకు నీరు లేకపోవడంతో, రైతులు సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు తెలడంతో ఆదేశాల మేరకు 25 హెచ్ పి రెండు మోటార్ల పంపును ఏర్పాటు చేసేందుకై పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఏర్పాటుకు కావలసిన నిధులను కూడా మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు. వీరి వెంట మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, గ్రామస్తులు సాయి బాబా గౌడ్, సుదర్శన్, సాయ గౌడ్, గోపాల్, రైతులు తదితరులు ఉన్నారు.

జగతి సింగ్ దల్లేవాల ఆరోగ్యానికి ఏమి ముప్పు ఏర్పడిన

# కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

**- ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య**

**సూర్య ఇందూరు**

ఎంఎస్పి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావాలని, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలని, నూతన వ్యవసాయ విధానాలను విరమించుకోవాలని, రైతు ఉద్యమానికి మోడీ ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని గత 45 రోజులుగా స్వయాన రైతు నాయకులు ఎస్కేఎంఎస్ జాతీయ నాయకులు జగదీష్ సింగ్ దల్లేవాల ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. వీరి ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుందని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పురు భూమయ్య అన్నారు. వీరికి ఏమాత్రం ముప్పు జరిగినా అది కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన అన్నారు తేదీ 8-1-2025న దల్లేవాల నిరాహార దీక్షకు మద్దతుగా, మోడీ ప్రభుత్వానికి నిరసనగా అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో కేంద్ర ప్రభుత్వ



దిష్టిబొమ్మ దగ్ధం చేయడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగ వ్యతిరేక మూడు వ్యవసాయ చట్టాల రద్దు కోసం, పంటల గిట్టుబాటుకై కనీస మద్దతు ధర కోసం ఏడాదికి పైగా రైతులు దేశ రాజధాని ఢిల్లీ చుట్టూ సింగు, డిగ్రీ, ఘూజాపూర్ ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. రైతుల డిమాండ్ల నెరవేరుస్తామని మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీర్ఘకాలిక ఆందోళనను విరమింపజేసింది. కానీ ఆ హామీలను నేడు పట్టించుకోవడం లేదు. ఎస్కేయం నాయకత్వంలో రైతాంగం మళ్లీ ఉద్యమిస్తున్నది. అందులో భాగంగా రైతాంగ నాయకుడు జగత్ సింగు దలియవాల్ గారు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నాడు. వారికి మా అఖిల భారత రైతు కూలీ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ తన సంఘీభావాన్ని ప్రకటిస్తున్నది. కనీస మద్దతు ధర చట్టాన్ని ఇకనైనా రూపొందించాలని డిమాండ్ చేస్తున్నాం. రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే ఉధృతమయ్యే ఆందోళనలో మేము కూడా భాగస్వామ్యం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం రైతాంగం పట్ల అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా ఈరోజు కేంద్ర సర్కారు దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందని భూమయ్య అన్నారు.లి ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి జిల్లా నాయకులు అగ్గు ఎర్రన్న బి సాయిలు రా పని గంగాధర్ శివకుమార్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పి ఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్ పంపిణీ..

**సూర్య - నవీపేట్**

మండలంలో గల యుపి ఎస్ పాఠశాల ఫకీరాబాద్ లో పి ఆర్ టి యు టీ ఎస్ క్యాలెండర్ ను పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు పెద్దోళ్ల భూమయ్య పంపిణీ చేశారు. అధ్యక్షుడు భూమయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర కీలకమైనదని విద్యార్థుల క్రమశిక్షణ లోపించ కుండా చూడాలని వారిని సన్మార్గంలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల పైన ఉందని ఆయన అన్నారు. కార్యక్రమం లో పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి శివకుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోపిడి రవీందర్,మేక సుధాకర్ రెడ్డి,భోగ లక్ష్మణ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మృత్యుంజయం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయంలో దొంగతనం

**సూర్య రాజంపేట**



రాజంపేటలోని పెద్దమ్మ దేవి ఆలయంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళం పగలకొట్టి హుండీలో ఉన్న నగదును దొంగిలించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ ఘటనను బుధవారం ఉదయం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ పుష్పరాజు మాట్లాడుతూ, ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నామని, దొంగలను త్వరగా గుర్తించి కేసును చేదిస్తామన్నారు..

## చైన్ స్నాచర్ అరెస్టు..

**- బంగారు గొలుసు రికవరీ.. -24 గంటలు చేదించిన పోలీసులు..**

**సూర్య - నవీపేట్:**



పోలీస్ స్టేషన్ పరిధిలోని నందిగాం గ్రామంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నిందితుడిని నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, నవీపేట ఎస్సై వినయ్ కుమార్ బుధవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ వినయ్ కుమార్ లు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నందిగాంకు చెందిన ఇందూర్ గంగామణి మెడలో నుంచి గుర్తు తెలియని దుండగుడు మోటార్ సైకిల్ పై వచ్చి రెండున్నర తులాల బంగారు గొలుసు ను సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఎత్తుకొని పోగా మంగళవారం నవీపేట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని సీసీ ఫుటేజీ వెరిఫికేషన్, టెక్నాలజీ ద్వారా నిందితుడైన గంగాధర్ ను మండల కేంద్రంలోని శివాజీ చౌక్ దగ్గర వెహికల్ చెకింగ్ చేస్తూ బుధవారం పట్టుకున్నారు. అతని వద్ద నుండి బంగారు గొలుసు, మోటార్ సైకిల్ మరియు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. 24 గంటల్లోనే చోరీ కేసును చేదించినందుకు ఎస్సై వినయ్ కుమార్, సహకరించిన క్రైమ్ పార్టీ పోలీసులను అభినందించారు.

## కనీసం మద్దతు ధర చట్టాన్ని వెంటనే రూపొందించాలి

## అఖిలభారత రైతు కూలి సంఘం డిమాండ్

**సూర్య కామారెడ్డి**

రైతాంగ వ్యతిరేక మూడు వ్యవసాయ చట్టాల రద్దు కోసం, పంటల గిట్టు బాటుకై కనీస మద్దతు ధర కోసం ఏడాదికి పైగా రైతులు దేశ రాజధాని ఢిల్లీ చుట్టూ సింగు, డిగ్రీ, ఘూజాపూర్ ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. రైతుల డిమాండ్ల నెరవేరు స్తామని మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చిందని దీర్ఘకాలిక ఆందోళనను విరమింపజేసిందని, కానీ ఆ హామీలను నేడు పట్టించుకోవడం లేదు. ఎస్కేయం నాయకత్వంలో రైతాంగం మళ్లీ ఉద్యమిస్తున్నది. అందులో భాగంగా రైతాంగ నాయకుడు జగత్ సింగు దలియవాల్ గారు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నాడు. వారికి మా అఖిల భారత రైతు కూలీ సంఘం కామారెడ్డి జిల్లా కమిటీ తన సంఘీభావాన్ని ప్రకటిస్తున్నదని. కనీస మద్దతు ధర చట్టాన్ని ఇకనైనా రూపొందించాలని డిమాండ్ చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం రైతాంగం పట్ల అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా ఈరోజు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు సూర నర్సయ్య డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో యాదగిరి, ఎండి అలీ, షేక్ ఇమామ్, సయ్యద్ అలీ, కాసిం, రాజు, సుజాత, ఫాతిమా, చంద్రకళ, లక్ష్మి, సాయవ్వ, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించిన స్థానిక ఎస్సై

**సూర్య కమ్మర్ పల్లి**




కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై అనిల్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ లో ఓటిపికాని, బ్యాంక్ ఖాతా నంబర్లు కానీ, ఆధార్ నంబర్ కానీ, పోలీసు వాళ్ళ డిపి తో వచ్చిన కాల్స్ కు కానీ ఎట్టి పరిస్థితుల్లో స్పందించకూడదని వివరించారు. విద్యార్థులు రోడ్లపై వచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ ఫోన్లు వాడటం వలన కంటి దుస్థితి లోపిస్తుందని, జ్ఞాపక శక్తి తగ్గుతుందని, నిద్ర పట్టకపోవడం వంటి జరుగుతాయని తెలిపారు. అందువల్ల విద్యార్థులు మొబైల్ ఫోన్ వాడటం తగ్గించాలన్నారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు వివరించారు. ఒకవేళ ఇలాంటి ఏవైనా మీ మొబైల్ ఫోన్ కు వచ్చినచో వెంటనే స్పందించి పోలీస్ శాఖకు లేదా 1930 సంబందించిన నెంబర్ కు ఫిర్యాదు చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి..

**- బాన్సువాడ బీజేపీ నాయకుల డిమాండ్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పైన దాడి చేసినటువంటి కాంగ్రెస్ దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని బాన్సువాడ భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. లేనియెడల దాడికి ప్రతి దాడి చేయాల్సి వస్తుందని, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సమయమనంతో ఉన్నంతవరకే ఈ ఆగడాలు జరుగుతాయని, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎదురు తిరగడం మొదలెడితే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రోడ్లమీద తిరగరని భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, బాన్సువాడ అధ్యక్షులు తృప్తి శివప్రసాద్, చిరంజీవి, డిసి ప్రసాద్, ఉప్పల అశ్విన్, గురిజే శివశంకర్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోరు మోటర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

**సూర్యఎల్లారెడ్డి**



మున్సిపల్ పరిధిలోని 12 వ వార్డు లోని ఒడ్డర కాలనీలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక నిధులతో వేయించిన బోరు బావికి బుధవారం నూతన బోరు మోటారు ను ఏర్పాటుచేసి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ టెంకాయ కొట్టి ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా బోరు బావి ఏర్పాటు చేసి బోరు మోటర్ ను బిగించి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్న వార్డ్ కౌన్సిలర్ నీలకంఠం కు కాలనీ వాసులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1 వ వార్డు కౌన్సిలర్ అల్లం శ్రీను, కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, కాలని వాసులు మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

**సూర్య- బిక్కనూర్**



విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన ఘటన బుధవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బైని మల్లారెడ్డి (61) అనే వ్యక్తి ఎప్పటిలాగే తన వ్యవసాయ పొలానికి నీరు పెట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లను ఎలుకలు కొట్టడంతో గమనించక తెగిన వైరు పై కాళ్లు పెట్టడంతో విద్యుత్ షాకుకు గురై మృతి చెందినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు